# మినీ కథలు

## కొత్త రచయితలు

గోవిందుణ్ణి చూచి వద్దామని బ్రహ్మదేముడు. సరస్వతితో కలిసి తిరుమలకు ప్రయాణం కట్టాడు. కొస్తంత దూరం నడిచి. ఆ పైన నడవలేక ఓ చెట్టు క్రింద చతికిలబడ్డారు. టైమ్ వేస్ట్ చేయడం ఇష్టంలేని బ్రహ్మదేముడు తన రికార్డ్స్ తెరచి బ్రహ్మరాత



### పాపం! ఆడాళ్ళు!

ఆర్. సి. కృష్ణస్వామిరాజు

రాయడం మొదలెట్టాడు. బోర్ భరించలేని సరస్వతి తన అభిమాన రచయిత్రి నవలలో లీనమైంది.

ఎండ వేడిమికి తట్టుకోలేని బ్రహ్మకు పట్టిన చెమట. తను వ్రాసే రికార్డ్సుని భీభత్సం చేస్తూంది.

"డామిట్। ఏమిటీ ఎండ?"— కోపం వచ్చింది బ్రహ్మకు.

చుట్టూరా చూశాడు.

స్నానం చేద్దా మన్పించింది.

కండువా చేతికి తీసుకున్నాడు.

కుళాయి దగ్గరికెళ్ళి స్నానం చేయడం ప్రారంభించాడు.

చల్లటి నీటికి సంగీతం పుట్టుకొచ్చింది బ్రహ్మకి. శుభ్రంగా స్నానం చేయడానికి. ప్రక్కనున్న రాయిని తీసుకున్నాడు. తృప్తిగా వుంది అతనికి.

కానీ ఏదో వెలితి— వీపు మీది దురద.

శతవిధాల ప్రయత్నించాడు. లాభం లేకపోయింది. వున్న చేతులు పూర్తి వీపుని కవర్ చేయలేకపోయాయి. దురద తీరలేదు.

చెట్టు క్రింద నున్న సరస్వతిని చూశాడు.

"ఏమేవ్ సరస్వతీ. వీపు కాస్త రుద్ది పుణ్యం కట్టుకోవే। ప్రాణాలు పోతున్నయ్" పిలిచాడు.

సరస్వతి ఇకేమీ వినేస్థితిలో లేదు. తన లోకంలో తనుంది.

తిరిగి తిరిగీ పిలిచాడు.

అబ్బే। సరస్వతి ఉలకలేదు. పలకలేదు.

అంతే — ఉగ్రుడై పోయాడు బ్రహ్మ.

కండువా తీసి తుడుచుకుని పరుగెత్తుకెళ్ళి తన రికార్డ్సుని తెరచి అందులో ఇలా వ్రాసేశాడు.

"ఈ ఆడాళ్ళకి వీపు దురద ఎలాంటిదో తెలియాలి- అందుకే మగాళ్ళకి ఆడాళ్ళు వీపు రుద్దాలే కానీ. ఆడాళ్ళకి మాత్రం ఎవ్వరూ రుద్దరు" అని ఎర్ర సిరాతో వ్రాసేశాడు.

అందుకే—

పాపం ఆడాళ్ళు స్నానానికి ఒంటిగా వెడతారు. అదే మగాళ్ళు— తోడు లేందే వెళ్ళరు.

(కల్పితం మాత్రమే— విమర్శలకి చోటివ్వకండి)

క్రీచుమంటూ శబ్దం చేసుకుంటూ ఆగిందో కారు. డోరు తెరుచుకుని క్రిందకు దిగిందో మెరుపుతీగ.

ఆమె చక్కగా ముస్తాబు అయివుంది.

వాలుజడ అల్లుకొని మల్లెపూలు పెట్టుకుని వుంది. నుదుట దోస బద్దంత బొట్టుపెట్టుకొని వుంది.

ఎర్ర బార్డరు జరీ చీర కటుకొని వుంది.

చీర బార్డరు కలరుకు మ్యాచింగ్ బ్లౌజ్ తొడిగింది.

ముఖానికి పౌడరు అద్దుకొని తళుకు తళుకున మెరిసిపోతోంది.

కళ్ళకు కాటుక దిద్దుకొని కళ్ళను మీనాలుగా తయారుచేసింది.

చుట్టూ ఒకసారి కలయచూసి తనకు ఎదురుగా వున్న గృహ ద్వారం ద్వారా లోపలికి వెళ్ళింది.

అక్కడ ఒకతను కూర్చొని వున్నాడు.

ఆమె అతన్ని చూసి నవ్వింది.

అతడూ నవ్వాడు.

నవ్వి। "అందుకేనా" అన్నాడు.

సిగ్గుల మొగ్గయి పోతూ అవునన్నట్లుగా తల వూపింది.

"సరే పదా" అన్నాడు.

ఇద్దరూ కలిసి అక్కడ వున్న తెరను తొలగించుకొని ఆవలి గదిలోకి వెళ్ళారు.

తెరను యథాప్రకారం సర్దారు.

ఏవో అస్పష్టంగా మాటలు వినపడుతున్నాయి అరగంట నుంచి.

ఒక్కసారిగా నవ్విన శబ్దం చిన్నగా.

హమ్మయ్య అన్న మగ గొంతుక.




### క్షణికం

నాగమల్లి

వాళ్ళిద్దరు బయటకు వచ్చారు.

అతను చమటలు కక్కుతున్నాడు.

ఆమె కళ్ళు సంతృప్తిగా నవ్వుతున్నాయి.

ఎప్పుడిస్తారు— అడిగింది ఆమె.

ఈ రోజు ఫిల్మ కడిగి ఆరబెట్టాలి. రేపు ఉదయం దెవలప్ చేసి రేపు సాయంత్రం ఫొటో యిస్తానన్నాడు.

ఆమె సరేనన్నట్లుగా తలవూపి. హ్యాండు బ్యాగ్ చేతికి తగిలించుకొని టకటక చెప్పులు శబ్దం చేసుకుంటూ చరచరా బయటకు వెళ్ళిపోయింది.

కారు డోర్ తీసి వేసిన శబ్దం. కారు స్టార్టుచేసి దూసుకుపోయిన శబ్దం.

నిశ్శబ్దం.